యానాద్రి చెరువులో వ్యర్థాలు వేస్తే చర్యలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో ఉన్న యానాద్రి చెరువును మంగళవారం స్థానిక ఈఓపీఆర్డీ మీనా కుమారి పరిశీలించారు. స్థానిక ఎంపీటీసీ సూరప్పుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం చెరువును పరిశీలించారు. ఇకపై ఈ చెరువులో చెత్తాచెదారం, జీవ వ్యర్థాలు వేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎంజిఎస్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా చెరువును సుందరంగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.సూరప్పుడు, నాయకులు ఎం.శంకర్, పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ సేవలకే ప్రాకులాట..... ?

సామాన్యులకు దక్కని దర్శనాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉన్నంతలో మర్యాదలు చేయడం కనీస మానవ ధర్మం. అతిథి మర్యాదలకు సంబంధించి ప్రత్యేకంగా 'ప్రోటోకాల్' ఉంటుంది. అధికారికంగా ప్రోటోకాల్ జాబితాలో ఉన్న వారికి నిబంధనల ప్రకారం మర్యాదలు చేయడం వేరు. అసలు ఏమాత్రం ప్రొటోకాల్ ప్రొవిజన్ లేనివారు, కాస్త ప్రముఖులు అనిపిస్తే చాలు, ఏమాత్రం కష్టం లేకుండా ఇష్టం వచ్చినట్లు నేరుగా దర్శనం చేసుకోవడానికి ముఖ దేవాలయాల్లో భలే మంచి అవకాశం లభిస్తుంది. తెలిసిన వారు, వారికి తెలిసిన వారు, కొంత పేరున్న వారు, ఊరూపేరూ ఉందో లేదో తెలియకపోయినా కాస్త ప్రముఖులుగా బిల్డప్ ఇచ్చే వారికి మాత్రమే అప్పన్న దర్శనమా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజా నేతలకు, ప్రత్యేక, ప్రముఖ అతిధులకు మర్యాదలు చేయటం భారత రాజ్యాంగ హక్కు. అయితే వారివెంట వచ్చే వారివలన ఆర్థికంగా ఎంతో నష్టం. అందువలన సామాన్యులు చాలా ఇబ్బంది పాలవుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ప్రోటోకాల్ వ్యయాన్ని తగ్గించుకోమని తిరుమల వెంకన్న దర్శనం తర్వాత చెప్పడం జరిగింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వివిధ రాష్ట్రాల, ఇతర దేశాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, ఇతర మంత్రులు, రాజ్యసభ, పార్లమెంటు, శాసనసభల సభ్యులు, లోక్‌సభ, శాసనసభల స్పీకర్లు, రాజ్యసభ, రాష్ట్రాల శాసనమండళ్ళ అధ్యక్షులు, ఆయా సభల ప్రత్యేక కమిటీలు, సుప్రీమ్ కోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, సైనిక, నావికా దళ, వాయుసేనలోని ఉన్నతాధికారులకు, భారతరత్న, పద్మవిభూషణ్, పరమవీర చక్ర, సివిల్ ఉన్నతాధికారులకు మాత్రమే ఉంది. భారత రాజ్యాంగంలోని 51ఎ ఆర్టికల్‌లోని ప్రాథమిక విధులతో కలిపి అన్వయించవలసి ఉంటుంది. అయితే ఇవన్నీ పట్టించుకునే నాధుడే కరువాయె. వారిపేరు, వీరిపేరు చెప్పుకుని స్వామి దర్శనంను ఉచితంగా ఎంతోమందికి దేవస్థానం వారు ప్రోటోకాల్ లేక మరేదో పేరు చెప్పి స్వామివారి దర్శనం చేసుకుని వేళ్లిపోతున్న వారి కంటే స్వామివారిపై భక్తి, భయం ఉన్న దాతలకు ఇవ్వాల్సిన సకల మర్యాదలు వారికిస్తే మరికొంతమంది దాతలు ముందుకొస్తారని దాతలు అంటున్నారు. అలా అని గోరంత ఇచ్చి కొండంత ఇచ్చారని చెప్పుకునే వారే ఉన్నారు. ఇటీవల ఆలయాలకు సంబంధించి ప్రభుత్వం కీలక

నిర్ణయం తీసుకుంది. ఏపీలోని ఆలయాల్లో ప్రొటోకాల్‌పై ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పట్టు వస్త్రాలను దేవాదాయ శాఖ మంత్రి లేదా సీనియర్ మంత్రి మాత్రమే సమర్పించాలనే నిబంధన ఉత్తర్వుల్లో ఉంది. పట్టువస్త్రాల సమర్పణ, దేవాలయాల్లో రాష్ట్ర పండుగల నిర్వహణకు అయ్యే ఖర్చును సీజీఎఫ్ నుంచి వాడుకోవాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఖర్చులకు సంబంధించిన యూసీలను సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి పాఠకులకు విదితమే.

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడ ట్వింకిల్ విద్యా నికేతన్‌లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.శాంతి మాట్లాడుతూ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ ప్రముఖంగా భారతదేశ ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త అన్నారు. కలాం భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చేయడం ద్వారా తన వృత్తిని ప్రారంభించారని అన్నారు. కలాం తన పుస్తకం ఇండియా 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు రచించారన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

భీమిలి: పేపర్ బాయ్ నుంచి దేశ ప్రెసిడెంట్‌గా ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని ముమ్మిడిశెట్టి ఆదిత్య అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భీమిలిలో ఈ నెల 2వ తేదీన ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ ఇండియన్ ఐకాన్స్ వద్ద అబ్దుల్ కలాం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మిడిశెట్టి ఆదిత్య మాట్లాడుతూ భారత రత్న అబ్దుల్ కలాం నిత్య విద్యార్థిగా నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. తన ఖాళీ సమయాల్లో ఎక్కువగా విద్యార్థులతో గడుపుతూ వారికి మార్గ నిర్దేశం చేసేవారని, వారిలో దేశభక్తిని నింపడానికి అనునిత్యం ప్రయత్నం చేశారని అన్నారు.

ఈ సందర్భంగా గుల్లల వెంకటేష్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాంను మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా అంటారని, ఈ రోజు మన దేశం రక్షణ రంగంలో సాధించిన విజయాలన్నిటికీ మూల కారణం అబ్దుల్ కలాం కృషి ఫలితాలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: జిల్లా టీడీపీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు నిరూపమానం అన్నారు. ఆ మహనీయుడి జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఒక శాస్త్రవేత్తగా, దేశానికి రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవలు దేశ ప్రజలు ఎవరూ మరువరానివని కొనియాడారు. విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన బాల్యం నుంచే ఎన్నో కష్టాలు పడి దేశానికి రాష్ట్రపతిగా ఎదిగారని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, కార్యదర్శి మమ్మద్ గౌస్, మహమ్మద్ జఫరుల్లా, షేక్ బాజ్జీ, సలీం, అబ్దుల్ భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలనీ రహదారులు అధ్వాన్నం
నిద్రపోతున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - ఆనందపురం: గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఇళ్లకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన రహదారుల పరిస్థితి ఉంది. కాలనీలోని ఇంటికి చేరాలంటే నరకయాతన. వివరాల్లోకెళ్తే మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనుక సుమారు అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 100 ప్రభుత్వ కాలనీలో హౌసులు కేటాయించింది. కొంతమేర ఇంటి పనులు పూర్తి చేసుకొని స్థానికంగా కొంతమంది నివాసముంటున్నారు. కానీ రోడ్ల పరిస్థితి విషయానికి వస్తే అధ్వాన స్థితిలో ఉన్నాయి. కాలనీవాసులు ఇంటికి చేరాలంటే తీవ్రమైన ఇబ్బందులకు తరచూ గురవుతున్నారు. చినుకు పడితే చిందరవందర పరిస్థితి. బురదతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులైతే నరకయాతనతో గమ్యం చేరాల్సిన పరిస్థితి మరికొంతమందికి ఉంది. సుమారు రెండు కిలోమీటర్ల మేర కాలనీ రోడ్లన్నీ కూడా పూర్తి అద్వాన స్థితిలో ఉండడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయవలసిందిగా స్థానిక కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధరలపై కంచరపాలెంలో సీపీఐ ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ: అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కుతోందని సీపీఐ ఉత్తర నియోజకవర్గ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని కోరుతూ సీపీఐ కంచరపాలెం శాఖ ఆధ్వర్యంలో కంచరపాలెం ప్రాంతంలో 55వ వార్డులో గంగానగర్, అశోకనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ధరల పెరుగుదలను వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయకత్వంలో జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు పూర్తి కావస్తున్నా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశంలో ఉన్న చుక్కల్ని తాకుతున్నాయని అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలను తగ్గించాలని సీపీఐ నిర్వహించే ప్రచార, ఆందోళన, పోరాట కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, కంచరపాలెం శాఖ కార్యదర్శి వి.నల్లయ్య, కంచరపాలెం శాఖ సభ్యుడు ఏ.ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

విశాలాంధ్ర - తగరపువలస: స్థానిక 1వ వార్డు బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం నిర్వహించారు. భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రపంచ శాంతి కోసం పరితపించారని ఐక్యరాజ్యసమితి కొనియాడుతూ అబ్దుల్ కలాం జయంతి రోజైన అక్టోబర్ 15ను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్ణయించిందని తెలియజేశారు. అంతరిక్ష రంగంలో కలాం చేసిన కృషి వర్ణించలేనిదని విద్యార్థులకు తెలియజేశారు.

రిలీవ్ అయిన స్థానంలోనే కొత్తవారికి బాధ్యతలు
టౌన్ ప్లానింగ్‌లో బదిలీల ప్రక్రియ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టౌన్ ప్లానింగ్‌లో ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి బదిలీ జరిగిన స్థానంలోనే నియమకాలు జరిపినట్లు సిసిపి ఏ.ప్రభాకర్ తెలిపారు. జోన్ 3 ఎసిపిగా పనిచేసిన కే.వెంకటేశ్వరరావు స్థానంలో సిహెచ్ మధుసూదన్‌ను ఏసీపీగా నియమించారు. జోన్ 4లో టీపీఓ ఎస్.వినయ్ ప్రసాద్ స్థానంలో కే.పద్మను, అదే జోన్‌లో టిపిఎస్ సిహెచ్ అనిత స్థానంలో సిహెచ్‌వి నారాయణ రావును నియమించారు. జోన్ 6 గాజువాక ఏసిపిగా పనిచేసిన శ్రీలక్ష్మి బదిలీ కావడంతో ఆమె స్థానంలో వచ్చిన కే.హరిదాసును ఏసీపీగా నియమించారు. అదే జోన్‌లో టిపిఓ ఎస్.రేవతి స్థానంలో ఓ.వరప్రసాద్‌ను నియమించారు. జోన్ 8 టీపీవో డి.తేజేశ్వరరావు స్థానంలో జి.బాలరాజును నియమించారు. మరో నలుగురును ఇంకా రిలీవ్ చేయాల్సి ఉంది. అయితే వారి స్థానంలో ముగ్గురు అధికారులు ఆయా ప్రాంతాల నుంచి రావాల్సి ఉండగా వారు వచ్చాక రిలీవ్ చేస్తామని సిసిపి తెలిపారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి: సీపీఐ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: రాష్ట్రంలో రోజురోజుకీ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ గాజువాక నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో కొత్త గాజువాక మార్కెట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ధరలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు టమాటా, మంచి నూనె ధరలు సలసల కాగుతున్నాయని, కాయగూరల ధరలు మండుతున్నాయని, సామాన్య, మధ్యతరగతి పేద ప్రజలు విలవిలలాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర ధరలను అదుపు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెటి పోలయ్య, కెంగువ అచ్యుత్ రావు, ఏ.విష్ణు, పి.దుర్గారావు, మహిళా నాయకురాలు కె.వనజాక్షి, పి.పద్మ, పప్పు అప్పారావు, ముత్తప్పారావు, మురళి, శేఖర్, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని 61వ వార్డ్ మల్కాపురం ప్రధాన రహదారి వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని, సామాన్య మానవుడు మూడు పూటలా తిండి తినే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు దిగివచ్చి నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ, సహాయ కార్యదర్శి రాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు, బగ్గం సత్యానంద రావు, పోతిన రాము, త్రినాథ్, కనకరాజు పాల్గొన్నారు.

కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రి గీతం సందర్శన

విశాలాంధ్ర - మధురవాడ: కేంద్ర ప్రభుత్వ స్కిల్ డవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి జయంత్‌చౌదరి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. వైద్య రంగంలోని వారికి నైపుణ్యాలను పెంచడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని, మూర్తి ప్రయోగశాలలను, మేకర్స్ స్పేస్, వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్‌లను ఆయన సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారతీయ యువతలో నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు, యువతలో నైపుణ్యాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి ఎప్పటికప్పుడు గ్యాప్ స్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక శాస్త్రాలు అభ్యసించే యువతకు సహితం ఉపాధిఅవకాశాలు పెంచడానికి ప్రత్యేక ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో నైపుణ్యాలను ప్రోత్సహించడానికి స్కిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. యువ పరిశోధకులను ప్రోత్సహించడానికి మూర్తి రీసెర్చ్ గ్రాంట్ రూపంలో పరిశోధన నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సత్యదేవ్, పలువురు డైరక్టర్‌లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

స్పెన్సర్ కళాసీలపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

విశాలాంధ్ర - విశాఖ : రేసపువానిపాలెం స్పెన్సర్ హైపర్ వద్ద విశాఖపట్నం జిల్లా ముఠా కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మన్మథరావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్ మాట్లాడుతూ స్పెన్సర్ యాజమాన్యం కళాసీల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కళాసీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పెన్సర్ మూసివేతతో కళాసీలు ఉపాధి అవకాశాలు పోయి రోడ్డున పడ్డారని తెలిపారు. వీరికి సర్వీస్ బెనిఫిట్స్ ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అసలు యాజమాన్యం కలకత్తాలో ఉంటూ లేబర్ ఆఫీసులో జరిగే జాయింట్ మీటింగులకు హాజరు కాకుండా సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేయడం మంచిది కాదని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి బి.నూక నాయుడు, బి.ఏసుబాబు, ఎస్.అచ్చం నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు శ్రీహరిపురంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నిధులతో నిర్మించిన జీవీఎంసీ స్కూల్ అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌ను మంగళవారం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ప్రారంభించారు. కోరమండల్ పరిశ్రమ అధికారులు సీఎస్సార్ నిధులతో ప్రజలకు ఉపయోగపడే ఈ మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ పరిశ్రమ అధికారులు, ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగ దుర్గాప్రశాంతి, వార్డు టీడీపీ మాజీ కార్పొరేటర్ సీరం ఉమామహేశ్వరి, వార్డ్ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, వార్డు ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రామ్మోహన్ నాయుడు, మాత శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బురదలో ప్రయాణం ఎలా...!

విశాలాంధ్ర - మల్కాపురం: శ్రీహరిపురం, మల్కాపురం, సింధియా మీదుగా టౌన్ వెళ్లేందుకు గాను వల్లభాయ్ పటేల్ వంతెనపై నుండి ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. అయితే ఇటీవల వంతెన మరమ్మతుల నిమిత్తం పోర్ట్ వారు ఈ రాకపోకలను నిషేధించారు. అయితే స్థానికంగా నివాసం ఉంటున్నారు ములగాడ మీదుగా శ్రావణి షిప్పింగ్ కంపెనీ మార్గంలో అటు ఫ్లైఓవర్ చేరుకుంటున్నారు. అయితే ఈ మార్గం ఎప్పుడు గుంతలతో బురదతో ఉండటంవల్ల తరచూ ప్రమాదాలు ఏర్పడుతున్నాయని శ్రావణ్ షిప్పింగ్ యాజమాన్యంతో పాటు పోర్టు యాజమాన్యానికి పలువురు తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అటువైపుగా ప్రయాణాలు సాగించేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై అటు యాజమాన్యాలకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ వారిలో ఎటువంటి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ మార్గాన్ని సులభతరం చేసి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలి
అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: గర్భిణులకు, చిన్నారులకు ప్రతిరోజు మంచి పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్థానిక రేసపువానిపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు శాతాన్ని, సరకుల నిల్వలను పరిశీలించారు. పిల్లల నేమ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. తనిఖీలో భాగంగా నిర్వాహకులతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై సూచనలు చేశారు. నెలవారీ సరకులు, టీహెచ్ఆర్, కేంద్రానికి వస్తున్న చిన్నారులకు అందిస్తున్న ఆహారం తదితర అంశాలపై నిర్వాహకులను ఆరా తీశారు. లోపాలు తలెత్తకుండా సరకులను అందజేయాలని, చిన్నారులకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అక్కడివారిని ఆదేశించారు.

విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా డోలా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొంతమందికే జిల్లా ఇన్‌చార్జి మంత్రులు కేటాయించారు. మరికొంతమందికి అవకాశం దక్కలేదు. కేటాయించిన వారికే రెండు జిల్లాలు అప్పగించడం విడ్డూరం. విశాఖ జిల్లాకు మంత్రి నారా లోకేష్ ఇన్‌చార్జి మంత్రి అని ప్రచారం జరిగినప్పటికీ విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి నియమితులయ్యారు. ఆయన విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ నుండి ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసారు. శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల ఇన్‌చార్జి మంత్రిగా అచ్చెన్నాయుడు, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వంగలపూడి అనిత, విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా డోలా బాలవీరాంజనేయ స్వామి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొల్లు రవీంద్ర, కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా పొంగూరు నారాయణ, తూ.గో., కర్నూలు జిల్లాల ఇన్‌చార్జి మంత్రిగా నిమ్మల రామానాయుడు, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాదెండ్ల మనోహర్, పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాల ఇన్‌చార్జి మంత్రిగా గొట్టిపాటి రవికుమార్, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా సత్యకుమార్ యాదవ్, కృష్ణా జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వాసంశెట్టి సుభాష్, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కందుల దుర్గేష్, బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొలుసు పార్థసారథి, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఎన్ఎండీ ఫరూఖ్, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా పయ్యావుల కేశవ్ , అనంతపురం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా టీజీ భరత్, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల ఇన్‌చార్జి మంత్రిగా అనగాని సత్యప్రసాద్, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఎస్.సవిత, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బీసీ జనార్ధన్ రెడ్డి, చిత్తూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	కనక సూరి అప్పారావు అట్టా, లక్ష్మి అట్టా, నారాయణ పేడాల, LP0000000033300, LP0000000065601	20-జూన్-24, 13- జూన్-24 నాటికి రూ.938929 & 235462	సర్వే నం.166/1, కొత్త తలారివానిపాలెం గ్రామం, గొల్లం పంచాయతీ, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531001. కొలత: 272.5 చదరపు గజాలు లేదా 227.837 చదరపు మీటర్ల విస్తీర్ణం.	లాంఛనప్రాయ స్వాధీనత, స్వాధీనత తేదీ: 10-అక్టోబరు-2024

తేదీ: 16.10.2024
ప్రదేశము: విశాఖపట్నం
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

అన్ని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్లు

అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్

విశాలాంధ్ర - పెందుర్తి: అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ సిఎం రమేశ్ తెలిపారు. పెందుర్తి నియోజవర్గం సబ్బవరం మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గొటివాడ బిఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గొర్లె రామునాయుడు, గోటివాడ గ్రామ సర్పంచ్ సాలాపు మీనా వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మిడతన మహాలక్ష్మి నాయుడు, కర్రి కనకరాజు, గొంప నరసింహ రావు, ఎంపీడీవో, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సిఎం రమేశ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా ఈ ప్రాంతా నికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని, మహిళలను

ప్రత్యేక రైళ్లలో అయోధ్యకు తీసుకెళ్తానని స్పష్టం చేసారు. గ్రామాలభివృద్ధికి పవన్ కళ్యాణ్ చేపట్టిన పథకాలను చూసి జగన్ అండ్ కో సిగ్గు పడాలని హితభోద చేశారు. ఎమ్మెల్యే రమేశ్ బాబు మాట్లాడుతూ ప్రతీ నియోజక వర్గానికి 25 కోట్లు ఖర్చు పెట్టి గ్రామాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం సంకల్పంతో ఉందని పేర్కొన్నారు.

కార్పొరేటర్ పివి సురేష్‌పై రౌడీషీట్ ఎత్తివేయాలి

గాంధీ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 60వ వార్డు కార్పొరేటర్ పీ.వీ సురేష్‌పై రాజకీయ కక్షలతో ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో నమోదు చేసిన అక్రమ రౌడీషీట్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ మంగళవారం విశాఖ పశ్చిమ నియోజక వర్గ సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు మళ్ళ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని, రాజకీయ దురుద్దేశంతో కేసులు బనాయిస్తున్నారన్నారు. తప్పుడు కేసులతో వైసిపి నేతలను టిడిపిలో చేర్చు కోవాలని చూస్తున్నారని, టిడిపి నేతల కేసులకు భయపడేది లేదని, టిడిపి నేతల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం అన్నారు. తప్పుడు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని, పోలీసులు టిడిపి నేతల దగ్గరికి వెళ్లి రాజీ చేసుకోవాలని చెబుతున్నారని, టిడిపి నేతలు సినిమా పోలీసుల తయారయ్యారన్నారు. పీవీ సురేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, సురేష్ పై రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండిస్తున్నాం అన్నారు. మాజీ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ మాట్లాడుతూ టిడిపి నేతల కేసులకు భయపడేది లేదని, వైయస్ జగన్ వారసులమని, టిడిపి నేతల కాళ్లు పట్టుకుంటే పోలీసులు కేసులు తొలిగిస్తారా ? పీవీ సురేష్‌పై రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండిస్తున్నామని, కూటమి ప్రభుత్వానికి ప్రజల బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు జాన్ వెస్లీ, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, నియోజకవర్గ పరిశీలకులు మొల్లి అప్పారావు, తిప్పలు దేవన్ రెడ్డి, పెడాడ రమణకుమారి, ఫ్లోర్ లీడర్ల బాణాల శ్రీనివాసరావు, కార్పొరేట్లు స్వాతి దాస్, అనిల్ రాజు, లావణ్య నాగరాజు, ముప్పల లక్ష్మీ సురేష్, గుండపు నాగేశ్వరరావు, శశికళ , రెయ్యి వెంకటరమణ, బల్లా లక్ష్మణరావు, గుడివాడ అనూష, తిప్పల వంశీరెడ్డి, పార్టీ నాయకులు మాధవి వర్మ, పళ్ళ దుర్గ, శ్రీదేవి వర్మ, ఆల్ఫా కృష్ణ, బోని శివ రామ కృష్ణ, పాత్రుడు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ డేటా ఆధార పద్ధతి ఆవిష్కరణ

విశాలాంధ-విశాఖపట్నం: ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐ డి ఎఫ్), ఒక ప్రైవేట్, లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ, అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మాట్‌లలో నైపుణ్యం యొక్క ప్రాముఖ్యాన్ని గణాంకపరంగా నిర్ణయించగల పరిమాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను అందించే 'ఆన్‌లైన్ గేమ్‌లలో నైపుణ్యం యొక్క పాత్ర నమూనా' పై ఒక నివేదికను ప్రచురించింది. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్థం చేసుకోవడానికి సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఇది మొదటి అధ్యయనం. భారతీయ గేమింగ్ కన్వెన్షన్ 2024లో గౌరవనీయమైన పాలసీ రూపకర్తలు, పరిశ్రమ వాటాదారులచే నివేదిక ప్రారంభించబడిందని ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ శుభాషిస్ గంగోపాధ్యాయ తెలిపారు.

అంతర్జాతీయ షిప్మెంట్‌లపై డీహెచ్‌ఎల్ ఎక్స్ ప్రెస్ 50 శాతం తగ్గింపు

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఇంటర్నేషనల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ ల్లో గ్లోబల్ లీడర్ అయిన డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్బౌండ్ షిప్మెంట్లపై డిస్కౌంట్లను అందిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. నవంబర్ 02, 2024 వరకు ఉన్న ఈ పరిమిత కాలం ఆఫర్ ఉంటుందన్నారు. అదే సమయంలో ఇంటర్నేషనల్ షిప్మెంట్లపై 50 శాతం వరకు తగ్గింపు, డొమెస్టిక్ షిప్మెంట్లపై 40 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు అన్నారు. స్టోర్‌లో ఆఫర్ పొందాలని ఎంచుకున్న కస్టమర్లు తమ షిప్ మెంట్ బుక్ చేసేటప్పుడు దివాలీ ఫిఫ్టీ ప్రోమో కోడ్‌ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. పండుగ సమయంలో ప్రాముఖ్యతను డీహెచ్ ఎల్ ఎక్స్ ప్రెస్ గుర్తించిందని, కస్టమర్లకు విశ్వసనీ యమైన నమ్మకమైన చౌకైన షిప్పింగ్ అందించడం ద్వారా మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ ప్రియమైనవారిని ఏకతాటిపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

వెస్టర్న్ డిజిటల్ డబ్ల్యూడి పర్పుల్ ప్రో డ్రైవ్‌లతో మెరుగైన పరిష్కారాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: వెస్టర్న్ డిజిటల్ సిసి టీవీతో మెరుగైన పరిష్కారాలను అందించనుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ నుంచి షాపింగ్ సెంటర్స్, స్కూల్స్, ఇళ్లలో సీసీటీవీలు ఎక్కువగా ఉంటున్నందువల్ల సరైన స్టోరేజ్ పరికరాన్ని ఎంచుకోవడం అనేది చాలా ముఖ్యంగా మారింది. అన్ని స్టోరేజ్ డ్రైవ్లను సృష్టించడం సమానంగా జరగదు. తనిఖీ కోసం నిర్దిష్టంగా ఎంచుకున్న వాటి యొక్క పనితీరు సీసీ టీవీ సిస్టమ్‌కి నమ్మకంగా ఉంటుంది. డబ్ల్యూడి పర్పుల్ ప్రో డ్రైవ్‌లు 22టిబి స్మామర్థ్యంతో అందుబాటులో ఉంటాయి. వాటిని 24/7 వీడియో స్ట్రీమింగ్ కోసం తయారు చేయబడ్డాయి. డబ్ల్యూ డి పర్పుల్ ఎస్ సి క్యు డి 101 అల్ట్రా ఎన్యూరెన్స్ మైక్రో ఎస్ డి కార్డ్ లు ఆయన కెమెరా స్టోరేజ్ సామర్థ్యాలతో పాటు సుమారు 1 టి బి స్టోరేజ్ సామర్థ్యాన్ని కూడా అందిస్తాయి. ఇవి సర్విలెన్స్ సిస్టమ్స్ యొక్క సవాళ్ల కోసం తయారు చేయబడ్డాయి. ఈ మయిరకో ఎస్ డి కార్డు ఎక్కడా చూడని పనితీరు ని, మన్నిక ని అన్ని పర్యావరణాల్లో అందిస్తాయి. అల ఎలాంటి కెమెరా ప్లేస్మెంట్ లను అయినా చక్కగా అందిస్తుందని వెస్టరెన్ డిజిటల్ ఇండియా యొక్క సీనియర్ డైరెక్టర్ ఖాలిద్ వని అన్నారు.

అందుబాటులోకి ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్

విశాలాంధ్ర -విశాఖపట్నం: ఇసుజు మోటార్స్ ఇండియా ఏఐఎస్-125 టైప్ సీ అంబులెన్స్ నిర్దేశనలతో పూర్తిగా- నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన అంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారు చేయబడింది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ అందించేవారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ భారతదేశము కొరకు రూపొందించబడినది. ఇది దేశములో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' అంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తుందని ఇసుజు మోటార్స్ ఇండియా డైరెక్టర్ తోరు కిషిమోటో చెప్పారు.

వైద్య సేవలపై కేంద్ర బృందం ఆరా

విశాలాంధ్ర - ఆనందపురం: అసంక్రమిత వ్యాధుల్పై రోగులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఢిల్లీ నుంచి కేంద్ర వైద్య బృందం మంగళవారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంయిం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రబృందం అధికారి డాక్టర్ జైత్రి నేతృత్వం లో ఈ పరిశీలన జరిగింది. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లాంటి వ్యాధులు ఎలా గుర్తిస్తున్నారు, రోగులకు ఎలాంటి వైద్య సదుపాయాలు అందుతున్నాయనే విషయంపై ఆరా తీశారు. లోడగలవానిపాలెం, వేములవలసకి చెందిన రోగులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సీ డీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమత, జిల్లా హెచ్‌డబ్లుసీ నోడల్ అధికారి డాక్టర్ బాలాజీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం గంగు నాయుడు, డాక్టర్ షహనాజ్ సాధీయ తదితరులు పాల్గొన్నారు.

డిస్‌లెక్సియాపై అవగాహన

విశాలాంధ్ర - ఆనందపురం: మండల పరిషత్ పాఠశాలలో డిస్ లెక్సియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పఠన వైకల్యం గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు అంజలి కుమారి, ప్రత్యేక ఉపాధ్యా యులు ముత్యాలనాయుడు, ఐఆర్పిలు శ్రీనివాసరావు, నాగమణి విద్యార్థులు, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్న తండ్రిని కడతేర్చిన కసాయి కొడుకు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి మండలం, నరవ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. మందలించాడనే కోపంతో కన్నతండ్రిని, ఓ కసాయి కొడుకు హత మార్చాడు. చెడుతిరుగుళ్ళు తిరుగుతున్న కొడుకు గోపిని, తండ్రి దేముడు తరచు మందలించేవాడు. దీంతో విచక్షణ కోల్పోయిన గోపి, కత్తితో తండ్రి దేముడు మెడపై దాడి చేసి నరికి చంపాడు. ఈ విషయం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పట్టభద్రులు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీటీఎఫ్ ఆనందపురం మండల అధ్యక్షులు గంగాధరుడు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు రిజిస్ట్రేషన్‌పై ప్రచారం నిర్వహించారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుండి 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలన్నారు. నవంబర్ 30 లోపు అర్హత ఉన్న ప్రతి ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సర్వీస్ సర్టిఫికెట్స్ అన్ని హైస్కూల్‌లకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్రావు, జిల్లా జనరల్ సెక్రటరీ టి.రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పి.రమేష్, జిల్లా కౌన్సిలర్ బి.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు జే.బాబురావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వివిధ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం: పల్లె పండుగలో భాగంగా ఆనందపురం మండలంలో బుధవారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గంభీరం, వేములవలస, లోడగలవానిపాలెం, తర్లువాడ గ్రామపంచాయతీలో పాల్గొని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొనాలని మండల ఎంపీడీవో డాక్టర్ జానకి తెలిపారు.

ట్వింకిల్ కిడ్స్‌లో అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - గాజువాక: ట్వింకిల్ కిడ్స్ స్కూల్‌లో భారత ప్రియతమ రాష్ట్రపతి స్వర్గీయ డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి, మహోన్నత విలువలు కలిగిన భారత వ్యాపార దిగ్గజం స్వర్గీయ డా. రతన్ టాటా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విదంగా వారి జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి జ్ఞాపికలను ప్రిన్సిపల్ డి కరుణకుమారి, కరస్పాండెంట్ డి శ్యామ్

మహనీయుల చిత్రపటాలకు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిధిగా శ్రీ పురోగామి (అమెరికా) అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - ఎంటర్ప్రైస్ అప్లికేషన్స్ , చేశాపేకే యూటీలిటీస్ కార్పొరేషన్ , డెలివారే , యూ ఎస్ ఏ విచ్చేశారు. గౌరవ అతిధిగా గాజువాక రైస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హరి వెంకటేష్, శ్రీమతి చిత్ర లేఖ దేవి హాజరయ్యారు. డా. కలామ్ గారు, డా. రతన్ టాటా గారు లాంటి మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని ఆ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత విలువలతో ఎదిగి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గౌరవ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్లె పండుగలో ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం అనంతవరం, పెంట గ్రామంలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాలలో 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఉపాధి హామీ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతవరం నుండి గంధవరం పోవడానికి మార్గమధ్యలో గడ్డపై నుంచి 30 లక్షలతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెంట గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోధల పావని గ్రామంలో కొన్ని సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, పంచకర్ల సందీప్, కోరాడ రాజబాబు, కాళ్ల నగేష్ కుమార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కే.రమణ, మాజీ జెడ్పీటీసీ కే.దామోదరరావు, గొర్రెపాటి ఎర్రి నాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి,

జనసేన మండల పార్టీ అధ్యక్షులు కే.రామస్వామి నాయుడు, బీజేపీ భీమిలి కన్వీనర్ కేఆర్ నాయుడు, అనంతవరం టీడీపీ నాయకులు జిపివై నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు వేళాయె...

నేటి నుండి ప్రైవేట్ మద్యం షాపులు
242 దరఖాస్తులు, 8 మంది విజేతలు
మండలానికి 8 షాపులు కేటాయింపు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో బుధవారం నుండి ప్రైవేట్ మద్యం షాపులలో అమ్మకాలు కొనసాగనున్నాయి. మండలంలో 242 దరఖాస్తులకు గాను ఎనిమిది మందిని వరించాయి. అందులో సీరియల్ నెంబర్స్ 129 నుండి 136 రెడ్డి కృష్ణ గురునాయుడు, కొల్లా రాంబాబు, ద్వారపూడి సత్య వరప్రసాద్ రెడ్డి, బెహరా భాస్కరరావు, దీప్తి లేట సమల్, సోమిరెడ్డి వెంకటేశ్వర స్వామి, మీసాల రామమోహనరావు, కొల్ల సన్యాసినాయుడులకు మండలంలో 8 షాపులు కేటాయించారు. అర్బన్ రూరల్ ఏరియాలకు ఒక సంవత్సరానికి గాను 85 లక్షలు 65 లక్షలు బిడ్డి కేటాయించారు. అందులో భాగంగా ఆనందపురంలో 26 పంచాయతీలకు గాను వేములవలస, ఆనందపురం, శిర్లపాలెం, చందక, బోయపాలెం, శొంఠ్యాం, గిడిజాల, సత్తరువు గ్రామాలకు సంవత్సరానికి గాను నగదను ఆరు దఫాలుగా బ్యాంక్ గ్యారంటీతో జమ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ తెలిపింది. వేములవలస జంక్షన్ పరిధిలో 85 లక్షలు, మండలంలో మిగతా ప్రదేశాల్లో 65 లక్షలు సంవత్సరానికి గాను కట్టవలసినట్లు తెలిపారు.

ఏదేమైనా సరే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చెప్పిన విధానం ప్రకారం బ్రాండ్ మద్యాన్ని తగ్గింపు రేట్లతో మద్యం ప్రియులకు అందించే విధంగా చర్యలు చేపట్టింది.

ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రభుత్వ హత్యే

ప్రజాగాయకులు మజ్జి దేవిశ్రీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రభుత్వ హత్యే అని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ అన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవిశ్రీ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా తను జీవించినంత కాలం తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పేద, బడుగు బలహీన వర్గాల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారని, మేధావిగా, మానవతావాదిగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారని అటువంటి ప్రొఫెసర్ సాయిబాబాను ప్రభుత్వం అకారణంగా పదేళ్లు జైలు జీవితం అనుభవించేలా చేసిందని తర్వాత సాయిబాబా తప్పులేదని తేల్చి ప్రభుత్వం విడిచిపెట్టిందని ఈ పదేళ్లు ప్రొఫెసర్ సాయిబాబా జైలు జీవితం గడిపారని అనంతరం చనిపోయారని అందుకే ఇది ప్రభుత్వ హత్యని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ అన్నారు. పాటల తూట ఉదయభాస్కర్ చాలా అద్భుతమైన పాట రాసి పాడారన్నారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో

పుట్టిన ప్రొఫెసర్ సాయిబాబా అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్, జీవ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు కొండంత అండ చంద్రన్న బీమా

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి: పేద, మధ్య, ధనిక అని తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆశరానిచ్చే చంద్రన్న బీమా పథకం రెడీ అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి టీడీపీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం కుటుంబంలో సంపాదన పరుడికి మాత్రమే బీమా వర్తించేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ సీకారం చేసిన దగ్గర నుండి పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. అందులో భాగమే చంద్రన్న బీమా అని చెప్పారు. 17 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ వర్తిస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు, సహజ మరణం అయితే 2 లక్షలు అందించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడం శుభపరిణామమని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా ఏడాదికి 2,800 కోట్లు అదనంగా ప్రభుత్వంపై భారం పడుతుందని అధికారులు నివేదిక ఇచ్చారని అన్నారు. ఎంత లోటు బడ్జెట్ ఉన్నా పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఏవిధంగా ఆలోచన చేస్తుందో ఇదొక నిదర్శనమని అన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - పెందుర్తి: భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి ఉత్సవాలు విశాఖ బీచ్ రోడ్డులోని గాయత్రీ విద్యా పరిషత్ ఎంఎల్బి స్కూల్లో ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ కే.మధురవాణి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి యువతకు అబ్దుల్ కలాం ఒక మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం జీవిత విశేషాలను వివరిస్తూ వీడియో ప్రదర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆచార్య డి.దక్షిణామూర్తి, కార్యదర్శి ఆచార్య పి సోమరాజు, ఆచార్య డివిఎస్ కామేశ్వరరావు

తదితరులు పర్యవేక్షించారు. అంతకు ముందు ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాదించిన పాఠశాలకు చెందిన మైలపల్లి అలేఖ్యను ప్రిన్సిపల్ కే.మధురవాణి అభినందించారు.